ప్రజాశక్తి
శుక్రవారం 8 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'బావుడా' పరిధి కుదింపు

చీరాల, పర్చూరు, అద్దంకిలను చేర్చాలని ప్రతిపాదనలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం కారణంగా బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (బావుడా) పరిధి కుదించబడింది. బాపట్ల పరిధిలో ఉన్న వేమూరు నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాలను రాజధాని ప్రాంత అభివృద్ధి సాధికార సంస్థ (సిఆర్‌డిఎ) లో కలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు 2022 డిసెంబరు 26న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో ఉన్న మండలాలను ఇందులో చేర్చారు. జిల్లాలో ఉన్న చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల పరిధిలో ▶ 3లో

పట్టుకున్న రేషన్ బియ్యంతో ఆర్డీవో, రెవెన్యూ అధికారులు

రైస్‌మిల్లుపై ఆర్డీవో ఆధ్వర్యంలో దాడులు 5లో

'వెలిగొండ' నిర్మాణ వ్యయం

రూ.10 వేల కోట్లకు.!

- ఇప్పటికే రూ.6062.88 కోట్లు ప్రాజెక్టు కోసం ఖర్చు
- ఇంకా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాల్సింది రూ.4 వేల కోట్లు..
- పూర్తయ్యేలోపు ఇంకా పెరగనున్న నిర్మాణ అంచనాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ఏటికేడు రూ.కోట్లలో పెరుగుతోంది. ప్రభు త్వం కేటాయించే నిధులకు, దీని నిర్మాణ వ్యయం పెరిగే తీరుకూ పొంతన కనిపించడం లేదు. ఇదే తీరున కొనసాగితే దీని వ్యయం ఇం కెన్ని రూ.కోట్లకు చేరుతుందోనన్న ఆందోళన కలుగుతోంది. తాజా నివేదికల ప్రకారం వెలిగొండ నిర్మాణ వ్యయం రూ.9700 కోట్లకు చేరింది. ఈ ఏడాది చివరికి సవరిస్తే రూ.10 వేల కోట్లకు చేరుతుందని అంచనా. ఇటీవల ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు మరో రెండేళ్లలో వెలిగొండను పూర్తిచేస్తామని ప్రకటించారు. రెండు దశల్లో దీన్ని పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకూ మొదటిదశ కూడా పూర్తి కాలేదు.

1996లో దీనికి అప్పుడూ.. ఇప్పుడూ.. సిఎంగా చంద్రబాబు శిలాఫలకం వేశారు. తర్వాత పదేళ్లు దీని పనులు మొదలు కాలేదు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలు వేగంగా అమలుచేసే దశలో ఉన్న చంద్రబాబు ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం సాధ్యం కాదనే వాదన వినిపించారు. జిల్లా నేతలకూ అదే చెబుతూ కాలం గడిపారు. 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దీని పనులను మొదలు పెట్టారు. ఆయన హయాంలో పనులు చకచకా జరిగాయి. తర్వాత మళ్లీ గ్రహణం పట్టింది. ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో దీని నిర్మాణ వ్యయం రూ.956 కోట్లుగా అంచనా వేశారు. తర్వాత పెరుగుతూ వచ్చింది. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుకు రూ.6062.88 కోట్లు ఖర్చు పెట్టారు. రెండు సొరంగాలు, డ్యాము నిర్మాణాలు, భూసేకరణ, పునరావాసం కాలనీలు వంటి పనులకు ఈ నిధులను వెచ్చించారు.

ఇప్పటి వరకూ పెట్టిన ఖర్చుపోనూ ఇంకా రూ.4 వేల కోట్లు కేటాయించాల్సి ఉంది. తక్షణం రూ.2500 కోట్లు కేటాయిస్తే గానీ మొదటి దశ లక్ష్యం నెరవేతుందని అంచనా. రెండేళ్ల గడువు పెట్టారు. అంటే అప్పటికి దీని నిర్మాణ వ్యయం మరో రూ.500 కోట్లు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఐదేళ్లకు రూ.2 వేల కోట్లు చొప్పున అంచనా వ్యయాలు పెరిగాయి. రూ.వెయ్యి కోట్లతో పూర్తికావాల్సిన ప్రాజెక్టును రూ.పది వేల కోట్లకు తెచ్చారు. అంటే దీని నిర్మాణ వ్యయం పది రెట్లు పెరిగింది. అందుకు ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం. 2004 నుంచి 2009 వరకూ వేగంగా సాగిన ప్రాజెక్టు పనులు తర్వాత నత్తనడకన సాగాయి. రెండు సొరంగాల పనులను అప్పట్లో వైఎస్ఆర్ ప్రారంభించారు. ▶ 3లో

14, 17 తేదీల్లో సిపిఎం నగర మహాసభలు 8లో

విద్యుత్ ఛార్జీల పెంపుపై మరో ఉద్యమం

డిసిసి ఆధ్వర్యంలో ఊరేగింపు నిరసన 5లో

తాగునీటి కోసం 'మూగ' వేదన

▶ మెయిన్ 6లో

న్యూజిలాండ్ ప్రధానితో నరేంద్రవర్మ, ఏలూరి

న్యూజిలాండ్ ప్రధానితో టిడిపి ఎమ్మెల్యేలు 8లో

ఆక్రమణల తొలగింపులో వివక్ష.!

- వైసిపి నేతల ఆస్తులే టార్గెట్.!
- తొలగింపు చర్యల్లో ఉద్రిక్తత
- మార్కాపురంలో పోలీసుల భారీ బందోబస్తు

ముందున్న భవనం వదిలేసి... లోపల భవనాన్ని కూల్చిన దృశ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలు తొలగించేందుకోసమని రహదారులపైకి వచ్చిన ఆక్రమణల తొలగింపు చర్యలకు అధికార యంత్రాంగం ఉపక్రమించింది. అయితే ఆక్రమణల తొలగింపులో వివక్ష... కక్షసాధింపు చర్యలు కనిపించడం విమర్శలకు తావిచ్చింది. ఒకరిద్దరి వైసిపి నేతల ఆస్తులే టార్గెట్‌గా గురువారం నాటి ఆక్రమణల తొలగింపు ప్రక్రియ జరిగిందనే విమర్శలున్నాయి.

మార్కాపురంలో వాహనాల రద్దీ అధికమైంది. రహదారులు నానాటికీ మూసుకుపోతున్నాయి. పట్టణంలోని మురుగు కాలువలను అడ్డాగా చేసుకున్న చిరు వ్యాపారులు ఇప్పటి వరకు జీవనం సాగించారు. మురుగు కాలువలపై, రహదారులకు ఇరువైపులా చిరువ్యాపారాలు సాగిస్తున్న వారిని తొలగిస్తే రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావించారు. పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల రోడ్డు, పూల సుబ్బయ్య కాలనీ రోడ్డు, కంభం రోడ్డు, నాగులవరం రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. ఆయా రహదారుల్లో ఇరువైపులా 650 మంది చిరు వ్యాపారాలు సాగిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. వారందరికీ పది రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో మురుగు కాలువలపై, రహదారులకు ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న బంకులను, చిన్నపాటి రేకుల షెడ్లను తొలగించాలని అధికారులు ఆదేశించారు.

మార్కాపురం మున్సిపాలిటీలోని ప్రధాన రహదారుల్లోని మురుగు కాలువలపై ఆక్రమణల తొలగింపునకు గురువారం ఉదయం ఆరు గంటలకు శ్రీకారం చుట్టారు. మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణలు ఆక్రమణల తొలగింపు చర్యలను పర్యవేక్షించారు. మార్కాపురం పట్టణంలో గురువారం చేపట్టిన ఆక్రమణ తొలగింపులో వివక్ష కొనసాగిందనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా గత ఎన్నికల్లో ▶ 5లో

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటమురళి

ముందస్తు పరీక్షతో

కేన్సర్ నుంచి రక్ష..

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి..
- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల

ముందస్తు పరీక్ష ద్వారా కేన్సర్ వ్యాధి నుంచి కాపాడుకోవచ్చని, ఆహార అలవాట్లు మార్చుకొని ప్రజలు కేన్సర్ వ్యాధి బారిన పడకుండా జీవించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గురువారం జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా బాపట్ల పట్టణం మున్సిపల్ హైస్కూల్ వద్ద నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ వెంకటమురళి జెండా ▶ 2లో

ముందస్తు పరీక్షతో కేన్సర్ నుంచి రక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఊపి ప్రారంభించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఇందుకోసం రాష్ట్రం, జిల్లాలలోని అన్ని గ్రామాలలో సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. సరైన జీవన విధానం లేని కారణంగా బీపీ, మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి జబ్బులు అధికంగా నమోదు అవుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసి సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్ చేయనుందన్నారు. వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధులు నివారించడం, తమ అలవాట్ల ద్వారా ప్రజలకు వచ్చే వ్యాధులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. కేన్సర్ వంటి జబ్బుల నుండి ప్రజలను కాపాడటానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ శారీరక శ్రమ క్రమం తప్పకుండా చేయాలన్నారు. ఇంటింటా సర్వే ద్వారా ప్రజలకు వైద్య సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. వ్యాధులతో బాధపడుతున్న వారందరినీ గుర్తించే సర్వే ప్రక్రియపై సర్వే బందానికి, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలలో మార్పు వస్తే ఇలాంటి రోగాలు గుర్తించి అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.విజయమ్మ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ శేషుబాబు, ఆర్డీవో పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహశీల్దార్ సలీమా, మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో దేశి సర్టిఫికెట్ కోర్సును (52 వారాలు) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కెవికె హెడ్ డాక్టర్ జి రమేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె హెడ్ మాట్లాడుతూ డీలర్లు వివిధ పంటలలో వచ్చే తెగుళ్లపై కనీస అవగాహన ఉంటేనే రైతులకు సరైన పిచికారీ మందులు, రసాయనిక ఎరువులను అమ్మగలరని అన్నారు. అవగాహన లేకుండా డీలర్లు పిచికారీ మందులు, రసాయనిక ఎరువులను అమ్మినట్లయితే రైతులు ఎక్కువగా నష్టపోవడానికి ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. దీని నివారణ కోసమని కేంద్ర ప్రభుత్వం వారు డీలర్లు కూడా పిచికారీ మందులు, రసాయనిక ఎరువులు అమ్మేటప్పుడు డీలర్లకు అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో దేశి సర్టిఫికెట్ కోర్సును తీసుకొచ్చారని తెలిపారు. కాబట్టి డీలర్లు ఈ సర్టిఫికెట్ కోర్సును చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఆర్ఎస్ దర్శి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ వరప్రసాదరావు మాట్లాడుతూ సస్యరక్షణ పద్ధతుల ద్వారా తగ్గనప్పుడు మాత్రమే రైతులకు సరైన పిచికారీ మందులు, రసాయనిక ఎరువులు అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏడిఏ బాలాజీనాయక్ మాట్లాడుతూ డీలర్లకు స్టాక్స్ రిజిస్టర్స్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టి మానస, గృహ విజ్ఞాన నిపుణులు, డీలర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PALLAVA SONU W/o. PALLAVA SRINIVASULU(Old Name)
Resident of F.No.205, Rajeev Colony, Koppolu Road, Ongole, Prakasam District, Andhra Pradesh.
I Have changed my name as
SHAIK RAHAMATH BI
W/o.SHAIK SOORAJ (New Name)
Hence after my name is know as
SHAIK RAHAMATH BI
W/o.SHAIK SOORAJ (New Name)

లింక్ డాక్యుమెంట్ పోయింది.

నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామానికి చెందిన కన్నా శివ నాగేంద్ర వర్మ S/o గురునాథం కు చెందిన సవరణ దస్తావేజు నెం: 115/2013 రిత్య మరియు దాఖలు దస్తావేజు నెం:88/2013 వెరసి పై విధంగా నా పేరిట రిజిస్టర్ కాబడిన దస్తావేజులు 05-10-2024 తేదిన రేపల్లె మండలం అడవి పాలెం నుండి బైక్ మీద రేపల్లె పట్టణానికి వచ్చే మార్గంలో జారి పడిపోయాయి. ఈ లింక్ డాక్యుమెంట్ దొరికిన వారు దయచేసి **ఈ క్రింది ఫోన్ నెంబర్ 9966894687కు తెలియజేయగలరు.**

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒంగోలు
OS No : 43/2024

శ్రీ చెన్నకేశవ మరియు ఆంజనేయస్వామి టెంపుల్
రిప్రజెండెడ్ బై ఈవో వెంకటసుబ్బారావు
వల్లూరు గ్రామం ... వాది
వర్సెస్
ఆళ్ల శ్రీనివాసరెడ్డి ... ప్రతివాది

To

ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి పాముల రెడ్డి,
వయస్సు 35 సంవత్సరాలు, R/o బి.నిడమానూరు
గ్రామం, నాగులుప్పలపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావాలో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబరు దావా లో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయడం వలన శ్రీ కోర్టు వారు నీ యొక్క హాజరు నిమిత్తం తేదీ:18-11-2024కి వాయిదా వేసి యున్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచకొనవలెను లెని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
చింతం వెంకటరామిరెడ్డి
టి.శ్రీలక్ష్మి
న్యాయవాదులు, ఒంగోలు

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
H.M.O.P.No: 56/2024

Between:
పల్లపు సురేష్ ...పిటిషనర్
మరియు
పల్లపు శ్రావణి అలియాస్ తన్నీరు శ్రావణి ...రెస్పాండెంట్

రెస్పాండెంట్: పల్లపు శ్రావణి అలియాస్ తన్నీరు శ్రావణి, భర్త: పల్లపు సురేష్, వయస్సు: 38 సం॥లు, వృత్తి: గృహిణి, ఇంటి.నెం.2-8, కె.బిట్రుగుంట, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పైన తెలిపిన కోర్టులో పిటీషనరు మీ నుండి విడాకులు కోరుతూ హిందు వివాహ చట్టం ప్రకారం కేసు దాఖలు చేసినారు. అట్టి కేసులో మీకు ఎన్నిపర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. అందుకు గాను సదరు కేసు యందు మీ హాజరు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా వాయిదా **తేది: 03-12-2024న ఉదయం 10-30గం॥ల**కు వేసియున్నట్లు తెలియపర్చడమైనది. ఆ రోజున మీరు స్వయముగా గానీ మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీరు సమాధానం తెలుపుకొనగలరు. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు ఇవ్వగలరు.

వాయిదా:03-12-2024

//కోర్టు వారి ఆదేశాల మేరకు//
జె.గోపీకృష్ణ
పిటీషనర్ న్యాయవాది
కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
06-11-2024 తెలంగాణ రాష్ట్రం

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం, రామాపురం గ్రామం డోర్ నెం.6-87 నివాసి **అన్నవరెడ్డి రామిరెడ్డి గారి కుమారుడు రామసుబ్బారెడ్డి** గారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియ జేయునది ఏమనగా,
నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని గిద్దలూరు సబ్‌రిజిష్టార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన విక్రయ **దస్తావేజు నెం.2229/2022** ద్వారా కొనుగోలు చేసి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నారు. సదరు దస్తావేజునకు ఒరిజినల్ లింక్ దస్తావేజు అయిన గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన **దస్తావేజు నెం.745/2016 ను** పోగొట్టుకున్నారనీ, ఎంత వెతికిననూ దొరకలేదనీ, సదరు విషయమై నా క్లయింటు రాచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చియున్నారనీ, సదరు పోలీసు వారు పోయిన దస్తావేజు దొరక లేదని సర్టిఫికేట్ ఇచ్చి యున్నారు. ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన హక్కులు గానీ, అభ్యంతరములు గానీ యున్న యెడల లేదా సదరు పోయిన దస్తావేజు దొరికిన యెడల, లిఖిత పూర్వకముగా తగిన దస్తావేజుతో ఈ నోటీసు ప్రచురించబడిన **(15) పదిహేను** దినములలోపు ఈ క్రింది సంతకం దారును సంప్రదించగలరు. లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరములు గానీ, హక్కులు గానీ లేవనీ, సదరు పోయిన దస్తావేజు దొరక లేదని భావించి మా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై బ్యాంకుల నుంచి ఋణము పొందగలరు. గడువు తర్వాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటును గానీ, తదుపరి జరుగు లావాదేవీలను గానీ బద్ధపరచజాలవని యావన్మందికి తెలియ జేయడమైనది.

ఆస్తి షెడ్యూలు: ప్రకాశం జిల్లా, గిద్దలూరు సబ్‌రిజిష్టార్ ఇలాకా లోని గిద్దలూరు మండలం, గిద్దలూరు నగర పంచాయితీ, గిద్దలూరు గ్రామ సర్వే నెం.517, 8వ వార్డు, 21వ బ్లాక్, రాజానగర్‌లోని 150 చ॥గ॥ల స్థలమునకు హద్దులు.
తూర్పు: ఆవుల శేఖర్ ఉరఫ్ రాజశేఖర్ గారి 9వ నెంబరు ప్లాటు, **పడమర:** ముత్రాసు రామకృష్ణయ్య తాలూకు 7వ నెంబర్ ప్లాటు, **ఉత్తరం:** రాకపోకల తూర్పు-పడమర నిడివి గల 18 అడుగులు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** రాకపోకల తూర్పు-పడమర నిడివి గల 18 అడుగులు వెడల్పు గలరోడ్డు. కొలతలు వెరశి 1350 చ.అడుగులు లేక 150 చ.గజములు లేక 127.5 చ.మీటర్లు గల స్థలము.

ఇట్లు... **చల్లా వెంకటప్పారెడ్డి**, న్యాయవాది
డోర్ నెం.46-139-63, 2వ లైన్, క్రిష్ణా నగర్,
వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సమతా నగర్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా. సెల్ : 9848044909

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: TENALI.
I.A.No.1561/2023
in
O.S.No.279/2023

Between:
Chennam Ramanjaneyulu .... Petitioner/Plaintiff
And
KammelaVenkataSambasiva Rao & Others ......Respondents/Defendants
To.
R2) :Marella DhanaSree,
W/o. Yedukondalu ,R/o. Kolaphalam(Vil),
Nizampatnam(Md),Bapatla Dt.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.1561/2023 పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈపేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ది:13-11-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది : 13-11-2024
పరిశా రవీంద్ర బాబు,
కటారి శ్రీనివాసరావు,
చిట్టా శారద,
పిటీషనరు/వాది తరపు అద్వకేట్స్,
తెనాలి,గుంటూరు జిల్లా,
సెల్ : 9848356442

శ్రీయుత ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.103/2008

బొమ్మిశెట్టి శ్రీరామమూర్తి (Died) మరియు ఇతరులు ....వాదులు
Vs
పాటిబండ్ల రాంబాబు మరియు ఇతరులు ......ప్రతివాదులు

నోటీసు

To,
D18) బొల్లినేని వెంకట స్వామి S/o లేటు తిరుపతి స్వామి ,చింతల, అల్లూరు (మం) కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా,
D19) బొల్లినేని రమేష్ బాబు S/o లేటు తిరుపతి స్వామి చింతల, అల్లూరు (మం) కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా.
D21) రామినేని రజని కుమారి, W/o శ్రీకాంత్ బాబు 1వ లైను, సుజాతనగర్, ఒంగోలు.

పై నెంబర్ దావాలో కోర్టు ద్వారా మీకు సమన్లు పంపగా, సదరు సమన్లు జారీకానందున, శ్రీయుత కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీచేయు నిమిత్తం తే.18-11-2024 దీన వాయిదా వేసినారు. కావున, సదరు తేదీన పై తెల్పిన కోర్టునందు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై అభ్యంతరములు ఉన్న యెడల తెలియపరచగలరు. లేని యెడల కోర్టు వారు పై నంబరు దావాను మీ పరోక్షమున తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు,
పసుమర్తి శ్రీధర్
న్యాయవాది, ఒంగోలు.

ప్రభుత్వ పనులను ఆటంకపరిస్తే చర్యలు: తహశీల్దారు

ప్రజాశక్తి-పామూరు

ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి పనులను ఎవరైనా అడ్డుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పామూరు తహశీల్దార్ డివి రమణరావు హెచ్చరించారు. పట్టణంలోని బాలసుబ్బయ్య నగర్ మూడో లైన్‌లో జరుగుతున్న సిసి రోడ్ల పనులకు ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న సంజీవరెడ్డి అభ్యంతరం తెలిపాడు. తహశీల్దార్ అక్కడకు వచ్చి పరిశీలించారు. వచ్చిన పనులు ఆపడానికి లేదని, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అభివద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తనకు సమాచారం అందించాలని, వెంటనే వచ్చి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తహశీల్దార్ వెంట సర్వేయర్లు, వీఆర్వోలు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

కేన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-దొనకొండ

కేన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్ని గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఇంటింటికి వచ్చి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం సునీత వివరించారు. క్యాన్సర్ వ్యాధిపై దొనకొండ పురవీదుల్లో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యమని, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహారం తదితర విషయాలను

దొనకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఇళ్లకు వచ్చి అవగాహన కల్పిస్తారన్నారు. అనుమానిత క్యాన్సర్ వ్యక్తులను ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు వ్యాధి నిర్ధారణ నిమిత్తం నిర్ధేశించిన తేదీల్లో పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె సునీత, సూపర్‌వైజర్లు కెవిడి ప్రభావతీదేవి, ఫ్లమింగ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
OS NO : 51/2024

శ్రీ చెన్నకేశవ మరియు ఆంజనేయస్వామి టెంపుల్
రిప్రజెండెడ్ బై ఈవో వెంకటసుబ్బారావు
వల్లూరు గ్రామం ... వాది
వర్సెస్
ఆళ్ల శ్రీనివాసరెడ్డి ... ప్రతివాది

To

ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి పాముల రెడ్డి,
వయస్సు 35 సంవత్సరాలు,
R/o బి.నిడమానూరు గ్రామం,
నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావా లో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబరు దావా లో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయడం వలన శ్రీకోర్టు వారు నీయొక్క హాజరు నిమిత్తం తేదీ:18-11-2024కి వాయిదా వేసి యున్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచకొనవలెను లెని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
చింతం వెంకటరామిరెడ్డి
టి.శ్రీలక్ష్మి
న్యాయవాదులు, ఒంగోలు

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: TENALI
I.A.No.1562/2023
in
O.S.No.279/2023

Between:
ChennamRamanjaneyulu. .... Petitioner/Plaintiff
And
KammelaVenkataSambasiva Rao & Others ....Respondents/Defendants
To.
R2) :Marella DhanaSree,W/o. Yedukondalu , R/o. Kolaphalam(Vil), Nizampatnam(Md),Bapatla Dt.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.1562/2023 పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ది:13-11-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది : 13-11-2024
పరిశా రవీంద్ర బాబు,
కటారి శ్రీనివాసరావు,
చిట్టా శారద,
పిటీషనరు/వాది తరపు అద్వకేట్స్,
తెనాలి,గుంటూరు జిల్లా,
సెల్ : 9848356442

ప్రజాశక్తి 3
శుక్రవారం 8 నవంబర్ 2024

'వెలిగొండ' నిర్మాణ వ్యయం రూ.10 వేల కోట్లకు..

(మొదటిపేజీ తరువాయి)

2009-14 మధ్య కూడా పనులు సజావుగా సాగలేదు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు అధికారంలోకి వచ్చినా పనుల్లో వేగం లేదు. అప్పట్లో కాంట్రాక్టర్లను మార్చారు. దాని కారణంగా ఏడాదిన్నర పాటు సొరంగాల పనులు ఆగిపోయాయి. దీంతో అప్పట్లో చంద్రబాబు దీన్ని ప్రారంభించే పరిస్థితి లేకుండా పోయింది. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక పనులు పూర్తిచేయడం దేవుడెరుగు.. ఆఖరులో ఆయన ప్రాజెక్టునే ప్రారంభించారు. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. గ్రామాలు ఖాళీ చేయకుండానే నిర్వాసితులను పోలీసులతో రాకుండా అడ్డుకొని ఎన్నికల ముందు ప్రారంభించారు. పాలకులు ఇలా వ్యవహరించారు. ఇలా ఏళ్ల పాటు సాగదీయడం వల్ల దీని నిర్మాణ వ్యయం తడిసిమోపెడైంది. ఇప్పుడు నిధులు కేటాయించాలంటే ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా మారాయి. అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు, అధికారంలోకి రాగానే దీన్ని ప్రారంభిస్తామని, నిర్వాసితులకు న్యాయం చేస్తామని చెబుతోన్న పార్టీలు.. అధికారంలోకి రాగానే మరిచిపోతున్నాయి. పాతికేళ్లుగా ఇదే జరుగుతోంది. ఎన్నికల్లో ఇదో నినాదంగా మారుతోంది. వాస్తవానికి 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల జనాభాకు తాగునీరు అందించాలని దీన్ని రూపకల్పన చేశారు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లో 30 మండలాలకు మేలు చేయనుంది. 53.85 టిఎంసీల నీటిని వినియోగించుకునే రిజర్వాయర్ ఇక్కడ సహజసిద్ధంగా కొండల మధ్య ఉంది. మూడు కొద్ది పాటి గ్యాప్‌లను సిమెంటు కాంక్రీటుతో పూడ్చి రిజర్వాయర్‌ను నిర్మించారు. ఇక మొదటి దశలో 1,19,000 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని ప్రతిపాదించారు. మొదటి సొరంగం పూర్తయింది. లైనింగు పనులు కావాలి. జరగాల్సిన పనులు రూ.369.53 కోట్ల మేరకు ఉన్నట్లు ఇంజనీరింగు అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. భూసేకరణ కోసం రూ.51.40 కోట్లు, పునరావాసం, ప్యాకేజీల కోసం రూ.10001.99 కోట్ల నిధులు కేటాయించాల్సి ఉంది. ఇక రెండో దశలో రూ.1592.37 కోట్లు మేరకు నిధులు అవసరం ఉందని అంచనా వేశారు. ఇందులో రెండో సొరంగానికి రూ.318 కోట్లు, రిజర్వాయర్‌కు రూ.93.98 కోట్లు, మెయిన్ కాలువకు రూ.31.40 కోట్లు, బ్రాంచి కాలువలకు రూ.422.69 కోట్లు, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థకు రూ.కోట్లు, అటవీశాఖకు పరిహారం కింద రూ.100 కోట్లు, పెండింగు బిల్లులకు రూ.56.23 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించారు. ఏదేమైనా ఇది పూర్తి కావాలంటే రూ.పది వేల కోట్లకు పైగానే ఖర్చు దాటేలా ఉంది. ఎంత వేగంగా చేస్తే అంత ఖర్చు తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సి ఉంది.

'బావుడా' పరిధి కుదింపు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న మండలాలు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలోనే ఉండిపోయాయి. బాపట్ల పరిధిలో ఉన్న మూడు నియోజకవర్గాల్లో ఒక నియోజకవర్గం మొత్తాన్ని కూటమి ప్రభుత్వం సిఆర్‌డిఎ పరిధిలో చేర్చడంతో బాపట్ల అతి చిన్న అథారిటీగా మిగిలిపోయింది.

బాపట్ల జిల్లా 3,672.61 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉండగా, ఇందులో బావుడా పరిధిలోకి 1301.68 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ప్రాంతాలను మాత్రమే తీసుకున్నారు. చీరాల, రేపల్లె మున్సిపాలిటీలు, 101 గ్రామ పంచాయతీలు బావుడా పరిధిలోకి ఉన్నాయి. అప్పట్లో జిల్లా మొత్తం బావుడా కింద తీసుకోవాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఈ కారణంగా చీరాల మున్సిపాలిటీ, అద్దంకి నగర పంచాయతీలు ఒంగోలు అథారిటీ పరిధిలోనే ఉండిపోయాయి. బావుడా ఏర్పడిన ఏడాది కాలం వరకు కార్యాలయం ఏర్పాటు కూడా జరగలేదు. తగిన మేరకు కార్యాలయ అధికార సిబ్బంది నియామకాలు జరిగింది లేదు. జిల్లా కలెక్టర్ పాత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బావుడా కార్యాలయాన్ని అక్కడి నుంచి తొలగించి ఇటీవల ఎంపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటులో లేఔట్ల అనుమతులు, బహుళ అంతస్తుల భవన కట్టడాలకు అనుమతులు సులభతరంగా, వేగంగా వస్తాయని, మున్సిపాలిటీ నిధులతో సంబంధం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు బావుడాకు ప్రత్యేకంగా నిధుల కేటాయించి ఈ ప్రాంతం అభివద్ధి చెందుతుందని భావించారు. కానీ బావుడా కార్యకలాపాలు అంతంత మాత్రంగానే జరిగాయి. కూటమి ప్రభుత్వ హయాంలో బావుడా కార్యకలాపాలు పుంజుకుంటాయని, నిధులు వస్తాయని భావిస్తున్న తరుణంలో బుధవారం జరిగిన రాష్ట మంత్రివర్గ సమావేశంలో బావుడాలో చేరి ఉన్న వేమూరు నియోజకవర్గాన్ని సిఆర్‌డిఎలో కలుపుతూ తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉన్న చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలను పాలనా సౌలభ్యం, ప్రజల కోరిక మేరకు ఒంగోలు అథారిటీ నుంచి తప్పించి బావుడాలో చేర్చాలని కోరుతున్నారు. బాపట్ల అర్బన్ డెలప్‌మెంట్ అథారిటీని జిల్లాలో ఐదు నియోజకవర్గాలతో ఏర్పాటు చేసి జిల్లాలోని పట్టణాలు, నగర పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ప్రజానీకం కోరుతున్నారు. ఇలా చేయడం ద్వారా బావుడా పరిధిలోని ప్రాంతాలు అభివద్ధి జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

విద్యార్థినులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ మిషన్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వంటగది, ప్రొవిజన్స్ గదులను పరిశీలించారు అనంతరం విద్యార్థినులకు అందించే బోజనం పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి పాఠశాలలోని వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన అర్థం అవుతుందా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మాధవి, ఉపాధ్యాయులు ు పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న విజయ్ ప్రతాప్‌రెడ్డి

మద్దిపాడు : మద్దిపాడులోని బీసీ హాస్టల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వంటగది, మెనూ కార్డును పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ ఏమి వండి పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎం. లక్ష్మణ్ నాయక్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎం.అంజిల,బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి కె. శ్రీనివాస్ రావు, డీటీ డబ్ల్యుఒ కె.జగన్నాథరావు, జిల్లా సివిల్ సప్లై డిఎస్ఒ ధనలక్ష్మి, సిడిపిఒ ఇవాంజలిన్, తహశీల్దారు సుజన్ కుమార్, ఎంఇఒ ఆంజనేయులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ పరిశీలన

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు మండలం పడమర వీరాయపాలెం పంచాయతీ పరిధిలోని సర్వేనంబరులో 8లో అక్రమంగా తెల్లరాళ్ల తవ్వకాలు జరుపుతున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీంతో స్పందించిన మార్కాపురం మైనింగ్ అధికారులు ఎజి. పోలిరెడ్డి, డిఎ. బాలరాజు అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తున్న ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. అక్రమ తవ్వకాలకు ఉపయోగించిన ప్రొక్లెయిన్, ఇతర వాహనాలను స్థానిక రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. మైనింగ్ నిర్వహించిన తెల్లరాళ్లు40 టన్నులు ఉంటుందని గుర్తించారు. వాటిని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

అక్రమంగా తవ్విన తెల్లరాళ్ల పరిశీలిస్తున్న అధికారులు

అక్రమ తవ్వకాలకు వినియోగించి వాహన యజమానికి రూ.50 వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో కురిచేడు ఆర్ఐ నాగరాజు, విఆర్ఒ ఆంజనేయులు పాల్గొన్నారు.

కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెంలోని కొలుకుల సెంటర్‌లో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటా నాయక్ ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షల గురించి ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. రేణుక మాట్లాడుతూ కేన్సర్ వ్యాధిని ముందస్తు వైద్యం చేయించుకోవడం వల్ల వ్యాధి నయం అవుతుందన్నారు. తొలుత ర్యాలీ నిర్వహిం చారు. కొలుకుల సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ కె. రమ్య మానస, ఎఎన్ఎం స్వర్ణలత, ఆశా వర్కర్లు రమణ, జయ, జయలక్ష్మి, లక్ష్మి కుమారి, గౌతమి కళాశాల, ఉదయ్ పబ్లిక్ స్కూల్, మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల, ఎస్‌టి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : దోర్నాల ఎస్‌సిపాలెంలో కేన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాగ్నిక్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లలచెరువు : మండల పరిధిలోని కొమరోలు, యండ్రపల్లి గ్రామాలో జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యండ్రపల్లి హోమియోపతి డాక్టర్ యాకోబు, కొమరొలు సిహెచ్‌ఒ శ్రీకాంత్, సార్డ్స్ సంస్థ కోఆర్డినేటర్ పులిచెర్ల గురవయ్య, ఎఎన్ఎం, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని సుందరయ్య కాలనీలో స్థానికేతరులకు 80 మందికి పట్టాల మంజూరు చేసినట్లు సిపిఎం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి ఆరోపిం చారు. ఈ మేరకు తహశీల్దారు కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి స్థానికేతరుల పట్టాలను రద్దు చేసి అర్హులైన పేద లకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అర్హులైన పేదలతో కలిసి తహ శీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించాడు.

వినతి పత్రం అందజేస్తున్న తిరుపతిరెడ్డి

కలశ ప్రతిష్టలో శిద్దా రాఘవరావు దంపతులు

శిద్దా దంపతుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక హరిహర క్షేత్రంలో అయ్యప్ప కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప. భవాని, శివ మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాత్రి సభయంలో అయ్యప్ప పడి భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకట బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా పెద్దబాబు, శిద్దా శ్రీనివాసరావు, శిద్దా సుధాకర్, గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఎగిరిబాబు, కాట్రగడ్డ రమణయ్య, లక్ష్మీనారాయణ, శిద్దా కాశి, బొమ్మిశెట్టి కిరణ్, గ్రంధి శ్రీహరి, నూకల సురేంద్ర, నూకల సుబ్రహ్మణ్యం, జ్యోతి గ్రానైట్స్ సిఇఒ శివరాం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఎంఇఒలు

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఇఒలు గిరిధర్ శర్మ, శివకోటేశ్వరరావు గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యారు ్థలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ నాయక్‌కు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎపిఎం రమేష్ అధ్యక్షతన విఎఒ, వాలంటర్లకు నిర్వహిస్తున్న ఉల్లాస్ శిక్షణా కార్యక్రమాన్ని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకుడు వై. చౌడిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ వసంత కుమారి, వెలుగు సిసిలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కంభం రూరల్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపవిద్యాశాఖాధికారి బి. శ్యామూల్ జాన్, ఎంఇఒ-2 శర్వాణి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వంట నిర్వాహకులకు భోజనం రుచి, నాణ్యత, పరిశుభ్రతల గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నందం శ్రీనివాసరావు, సిఆర్‌పి మురళీమోహన్, ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జీవనోపాదుల ఏర్పాటుకు ప్రభుత్వం పిఎం విశ్వకర్మ శిక్షణ ఇస్తున్నట్లు టీం లీడర్ సాగర్, జయరాజు, ప్రీతి తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో పిఎం విశ్వకర్మ శిక్షణలో భాగంగా చెప్పుల తయారీ, ధోబీ, బుట్టల తయారీపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో గురువారం ముగిసింది. శిక్షణ పొందిన వారికి స్టైఫండ్‌చ, సర్టిఫికెట్లు అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 15 వేలు విలువైన టూల్ కిట్‌ను అందజేశారు..

నాణ్యమైన భోజనం అందించాలి

పలు పాఠశాలల్లో ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి తనిఖీ

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సీహెచ్ విజయ ప్రతాపరెడ్డి అన్నారు. చీరాలలో గురువారం పలు స్కూల్స్, హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మొదట ఈపురుపాలెం ఎయిడెడ్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ హాస్టల్‌ను పరిశీలించి వంట గదిలో కూరగాయలు కుళ్ళిపోయి ఉండటంతో నిర్వహుకుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్లో తనిఖీలు చేపట్టిన ఆయనకు విద్యార్థులు పలు సమస్యలను వివరించారు. విద్యార్థులకు అందించాల్సిన భోజన సదుపాయాల్లో అనేక లోపాలు ఉన్నట్లు ఆయన గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిర్వాహకుల పనీతిరు గతంతో పోలిస్తే ఎంతో మెరుగు పడిందన్నారు. స్కూల్స్‌లో పిల్లలకు అందించే ఆహారంలో లోపాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ సక్రమంగా అమలయ్యేలా

విద్యార్థులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి

చూడాలన్నారు. మెనూ పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

చీరాల ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ తీరు వివాదాస్పదంగా ఉందని, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు సక్రమంగా అందడంలేదని ఏపీ మోడల్ స్కూల్ మేనేజింగ్ కమిటీ చైర్మన్ దగ్గుబాటి రాంబాబు విజయ ప్రతాపరెడ్డికి ఫిర్యాదు చేశారు. పిల్లలకు ప్రతిరోజూ అందించాల్సిన పండ్లు, పాలు ఇవ్వడం లేదన్నారు. ఆర్ఓ ప్లాంట్ వారం కూడా పని చేయలేదని అన్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ప్రిన్సిపాల్‌ను కోరినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ విషయంపై విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14న రాష్ట్ర స్థాయిలో మీటింగ్ జరుగుతుందని చీరాల ఏపీ మోడల్ స్కూల్ విషయం అక్కడ చర్చకు పెడుతున్నామని ఇక్కడ అలసత్వం వహిస్తున్న అధికారులకు మెమో జారీ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వేటపాలెం: పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈపూరుపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, జాండ్రపేట హైస్కూలు, చౌక డిపోలు, పౌరసరఫరాల గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించారు. దేశాయిపేట ఎమ్మెల్సీ పాయింట్ గోడౌన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. మంచినీటి ప్లాంట్ నిరుపయోగంగా ఉండటంతో హెచ్‌ఎంలకు మెమోలను జారీ చేశారు. ఈయన వెంట ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్, లీగల్ మెట్రాలజీ నాగేశ్వరరావు ఉన్నారు.

రోడ్డు వెంట వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని నర్రావారిపాలెం పరిధిలోని గుండ్లకమ్మకు వెళ్లే రోడ్డును టిడిపి యూత్ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. 2022లో పాలెం యూత్ యువకులు గుండ్లకమ్మకు నదీ స్నానానికి వెళ్లే మహిళలు, స్వాముల కోసం శుభ్రపరచగా ఇటీవల ఆ ప్రాంతంలో బిల్డింగ్ వ్యర్థ పదార్థాలను అక్కడ కొంతమంది కుప్పలు కుప్పలుగా పోశారు. ఈ వ్యర్థాలను టిడిపి నాయకులు దోప్పలపూడి ప్రసాద్ యువత ఆధ్వర్యంలో యంత్రాల సహాయంతో రహదారిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నర్రా శివకృష్ణ, బిల్లపాటి రామాంజనేయులు, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి- బట్టిప్రోలు

అనారోగ్యం చికిత్స పొందుతున్న భట్టిప్రోలు మండలం, ఓలేరు గ్రామానికి చెందిన కేశన హనుమంత రావుకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.15 వేల చెక్కును ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరమన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

వెయిట్ లిఫ్టింగ్‌లో యూనివర్సిటీ జట్టుకి ఎంపిక

ప్రజాశక్తి - నగరం

శ్రీ వెలకపూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థి ఎ.అరుణేష్ బాబు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించి యూనివర్సిటీ జట్టుకి సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీలో జరిగే నేషనల్ గేమ్స్‌లో విద్యార్థి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ పి.అమరేష్ రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అరుణేశ్ బాబు

కార్మికుల జీతాలు పెంచాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి మంజుందర్

ప్రజాశక్తి -అద్దంకి

పెరిగిన ధరలకు అనుగుణంగా మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిహెచ్ మంజుందర్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంజుందర్ మాట్లాడుతూ 2018 ముందు వరకు పారిశుధ్య కార్మికులతో సమానంగా ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు ఉండేవని, ప్రస్తుతం వారికంటే తక్కువ జీతాలు తీసుకుంటూ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఏదోర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై కార్మికులు గంపెడు ఆశతో ఉన్నారని, ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్లేందుకు ఈ నెల 10వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సుకు ఇంజనీరింగ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అద్దంకి మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా శామ్యూల్, కార్యదర్శిగా జాన్, మార్క్, మారుతీ, రవితేజ, అశోక్, ప్రేమ్ తదితరులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు తిరుపతిరెడ్డి, తంగిరాల వెంకటేశ్వర్లు, జాషువా తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు, కార్మికులు

డిప్యూటీ తహశీల్దార్ మస్తాన్‌రావుపై కలెక్టర్ విచారణకు ఆదేశం

ప్రజాశక్తి-యద్దనపూడి

యద్దనపూడి మండల డిప్యూటీ తహసీల్దార్ యద్దనపూడి మస్తాన్ రావుపై జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కృష్ణ విచారణకు ఆదేశించారు. డీటీగా పనిచేస్తూ ఎల్ఐసి ఏజెంట్‌గా కూడా పనిచేయడం చట్టరీత్యా నేరమని కలెక్టరుకు ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వ నుంచి జీతం తీసుకుంటూ తద్వారా ఆయన కొంతమందిని ప్రలోభాలకు గురిచేసి ఎల్ఐసి పాలసీలు కట్టించుకున్నారని మండల ప్రజలలో కూడా చర్చ జరుగుతోంది. తన ఉద్యోగ హోదాని అడ్డం పెట్టుకుని నిర్బంధంగా పాలసీలు చేయి స్తున్నారని అభియోగాలు ఉన్నాయి. విచారణ అధికారిగా బాపట్ల ఆర్డీవో పి.గ్లోరి యాని నియమించినట్లు తన ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆయన సూచిం చినట్లు తెలిసింది. ఈయన గతంలో బల్లికురవ ఆర్ఐగా పనిచేస్తూ సస్పెండ్ కూడా అయ్యారు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యాన్ని పక్క దారి పట్టించినందుకు ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ విషయమై బాపట్ల ఆర్డీవో పి.గ్లోరి యాను ప్రజాశక్తి ఫోన్లో సంప్రదించగా మస్తాన్ రావుపై విచారణ కొనసాగుతుందని, నివేదిక త్వరలో అందజేస్తానని ఆమె తెలిపారు. విచారణ నిష్పక్షపాతంగా జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

డీటీ మస్తాన్‌రావు

ఎన్‌జి రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌జి రంగా కృషి

ప్రజాశక్తి-బాపట్ల

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్జీరంగా కృషి చేశారని, ఆయన స్ఫూర్తితో నూతన ఆవిష్కరణలకు తెరతీయాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి. ప్రసూనరాణి అన్నారు. గురువారం ఆచార్య ఎన్.జి. రంగా 124వ జయంతి సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసూన రాణి మాట్లాడుతూ జీవిత చరమాంకం వరకు వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతు అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన ఆచార్య ఎన్.జి. రంగా జీవితాన్ని వ్యవసాయ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. అధికారులు, బోధనాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో

డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఆచార్య ఎన్జీరంగా జయంతి వేడుకలను అసోసియేట్ డీన్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్జీ రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.అశోక్ కుమార్, బి.శ్రీనివాసులరెడ్డి, ఎస్.విష్ణువర్ధన్, లావణ్య, వెంకటేశ్వర్లు, బోధన బోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీల బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి - రేపల్లె

పంచాయతీలను బలోపేతం చేయడమే ప్ర భుత్వ లక్ష్యమని టిడిపి నాయకులు ఆరేపల్లి వీరబాబు అన్నారు. గురువారం మండలంలోని పేటేరులో రూ.15 లక్షల అంచనా వ్యయంతో సుమారు 800 మీటర్ల సీసీ రోడ్డు పనులను ప్రా రంభించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. నిధులను ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసే ఆర్థిక సంఘం నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించి, దుర్వినియోగం చేసిందన్నారు. ఒకవైపు హక్కులు, విధులు, నిధులు కోల్పోయి పంచాయతీ పాలకవర్గాలు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఉనికే ప్రశ్నార్థకంగా మారిన పంచాయతీరాజ్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వంతో మళ్లీ పూర్వ వైభవం వచ్చిందన్నారు. పైగా ఐదేళ్ల వైసీపీ పాలనలో ఊసేలేకుండా పోయిన గ్రామ సభల నిర్వహణకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి నాగరాజు, గోలి వెంకటేశ్వరరావు, గోలి రామ శేషగిరిరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

మేదరమెట్ల: మండలంలోని మేదరమెట్ల గ్రామంలో రావినూతల రోడ్డులో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నే రామారావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారాన్ని చేపట్టిన కొన్ని నెలలలోనే ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు పల్లె పండుగ పేరుతో ప్రారంభించటం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నే దుర్గారావు, మేదరమెట్ల రాజశేఖర్, మన్నే యుగంధర్, ప్రసాదరావు, రేగుల సంజీవరావు, రేగుల నాగేశ్వరరావు, పంచాయతీ మెంబర్ రేగుల రమాదేవి, సర్దార్ ఖాన్, చిన్న, శ్రీనివాసరావు, పుట్ట భాస్కరరావు, టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కంభం రూరల్

సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు ఏపీఎం, ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు విఓఎల సంఘం సిఐటియు అనుబంధం కంభం మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిరెడ్డి శ్రీలక్ష్మి, దొంతా కాశీ రత్నం, వీవోఏల సంఘం నాయకులు రహమత్, హసీనా, వేల్పుల విజయ, ఉయ్యాలవాడ రత్నమ్మ పాల్గొన్నారు.

రైస్‌మిల్లుపై

ఆర్డీవో ఆధ్వర్యంలో దాడులు

1624 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంత నూతలపాడులోని వడ్డెరపాలెం సమీపంలో నున్న నాగరాజా ట్రేడర్స్ రైస్‌మిల్‌పై ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో సంతనూతల పాడు, మద్దిపాడు తహశీల్దార్లు వేమూరి ఆదిలక్ష్మి, ఎం.సుజన్‌కుమార్‌తో కూడిన బృందం బుధవారం అర్ధరాత్రి దాడి చేశారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఒంగోలు ఆర్‌డిఒ ప్రసన్నలక్ష్మి సదరు సంతనూతలపాడు రైస్ మిల్లుపై దాడులు నిర్వహించారు. రేషన్ బియ్యం విడిగా నిల్వలు, స్టాకు ఉన్నట్టు గుర్తించి జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, సివిల్ సప్లై అధికారులకు ఫోన్లో సమాచారం అందిం చారు. తదుపరి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి పద్మశ్రీ, ఒంగోలు శింగరాయకొండ, కేంద్రాల ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు బి రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వంశీ తదితరులు సదరు బియ్యం నిల్వ ఉంచిన రైస్ మిల్‌కు చేరుకున్నారు. రైస్ మిల్లులో 50 కేజీల 575 బస్తాలు పాలిష్ చేసిన బియ్యం సిద్ధంగా ఉంచినట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన పాలిష్ చెయ్యని బియ్యం 969 బస్తాలను రాసులుగా నిల్వ చేశారు. సంతనూతలపాడు చుట్టుపక్కల రేషన్ డీలర్ల నుంచి సేకరించిన 88 బస్తాల రేషన్ బియ్యం గోతాలతో మినీ లారీ రైస్ మిల్లుకు చేరుకొని లోపల ఆగి ఉంది. ఆ వాహనాన్ని అధికారులు సీజ్ చేశారు. గురువారం ఉదయం ముఠాకూలీలతో రాసులలో నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని గోతాలకు నింపి కాటాలు వేయించగా 50 కేజీలకు సంబంధించి 1624 బస్తాల రేషన్ బియ్యం అధికారులు లెక్కల్లో తేలింది. వాటిని లారీల ద్వారా ఒంగోలు, శింగరాయకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ, ఎఫ్‌ఐ గుణవంశీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్‌తేజ, ఆర్డీవో కార్యాలయ ప్రతినిధులు వి.మనోహర్‌రెడ్డి, కే.సాయిపవన్, వీఆర్వో వెంకటస్వామి చీమకుర్తిలోని రైస్ మిల్లుకు తరలించారు. నాగరాజా ట్రేడర్స్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు రాజ్యలక్ష్మి, శివరామకృష్ణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలోని పీర్లమాన్యం, సమతానగర్, ద్వారకానగర్, మిల్క్ డైరీ, తదితర ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్ డిఈఈ కెవి.పాండురంగారావు తెలిపారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై మరో ఉద్యమం

- పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి
- దీపం పేరుతో చీకట్లు నింపుతున్న కూటమి
- డిసిసి ఆధ్వర్యంలో లాంతర్లతో నిరసన



లాంతర్లతో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరో ఉద్యమం చేపడతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సర్దుబాటు, విద్యుత్ కొనుగోలు ఛార్జీల పేరిట ధరలను భారీగా పెంచడంపై డిసిసి ఆధ్వర్యంలో ఒంగోలు ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం వద్ద కిరోసిన్ లాంతర్లు, ప్లకార్డులతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ఇంధన ఛార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం సరికాదన్నారు. సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. విద్యుత్ ఛార్జీల పెరుగుదల వినియోగదారులకు అధిక భారంగా మారుతోందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో రూ.2862 కోట్లు రాయితీ చూపించి విద్యుత్ ఛార్జీల పేరుతో కేవలం ఐదు నెలల కాలంలో 18 వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి దోపిడీ చేయడం సమంజసం కాదన్నారు. అధికారంలోకి వస్తే ఎన్‌డిఏ ప్రభుత్వం 35 శాతం విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి ప్రజలపై ట్రూ అప్ చార్జీల పేరుతో ఆర్థిక భారం మోపడం సమంజసం కాదన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు ఛైర్మన్ క్రైపు వెంకట కష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్ చిలక అనిల్ మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంధన సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచడంతో ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు టి.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వంపై ప్రజలు కోపంతో ఉన్నారని, ఈ నిర్ణయంతో కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం పునః సమీక్షించుకుని పెంచిన ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బీఆర్ గౌస్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి చిహ్నమని తెలిపారు. పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరింత భారం మోపడం ప్రభుత్వానికి తగదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంత నూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్‌రాజ్ మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా కుంగిపోతున్న ఈ సమయంలో ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడం అన్యాయమన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌సి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున్‌రావు, జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రిహానా భాను , తెలగపూడి బుజ్జి బొడ్డ సతీష్, నారు తిరుమల నాయుడు, సుధీర్, ఎస్‌కె రసూల్, గిడ్యోన్, గోరంట్ల కోటేశ్వరరావు, ముల్లా జిలాని, ఎన్. ఇమ్మానియేల్, మరియమ్మ పాల్గొన్నారు.

9న యుటిఎఫ్ మండల మహాసభ

ప్రజాశక్తి-మార్కాపురం

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబ రాలతో పాటు పెద్దారవీడు మండల యుటిఎఫ్ మహాసభ ఈ నెల 9న మార్కాపురంలోని జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం పెద్దారవీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.పాపయ్య, డి.యల్లమందారెడ్డి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం గౌరవాధ్యక్షులు షేక్ ఎ. రెహమాన్, సహాధ్యక్షులు డి.శ్రీని వాసులు, పి.రూతుకుమారి, కోశాధికారి కె.ఎ.శ్రీనివాసులు, జిల్లా మహిళా ప్రతినిధి ఎస్.మహాలక్ష్మి, గౌరవ సలహాదారు యు.మధుసూదన్‌రావు కోరారు.

నిబద్ధతకు మారుపేరుగా డిఆర్‌ఒ సత్తిబాబు

వీడ్కోలు సభలో కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిబద్ధతకు మారుపేరుగా డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. బదిలీపై వెళ్తున్న డిఆర్ఓ సిహెచ్. సత్తిబాబుకు వీడ్కోలు సభ స్థానిక కలెక్టరేట్ లో గురువారం జరిగింది. పుష్ప కిరీటం, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయనకు బహుమతులు, జ్ఞాపికలు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వనరులు తక్కువగా ఉన్నప్పటికీ డిఆర్ఓ సత్తిబాబు సమర్థంగా పనిచేశారని చెప్పారు. విధి నిర్వహణలో అత్యంత బాధ్యతతో వ్యవహరించారని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ నిబద్ధతతో పని చేశారన్నారు. మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి అధిగమించేలా ప్రణాళికతో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో బాధ్యతతో పనిచేయడం ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

డిఆర్ఓ సత్తిబాబును సత్కరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ మాట్లాడుతూ మంచి మనిషిగా చిరు నవ్వుతో విధులు నిర్వహించే అధికారిగా సత్తిబాబు ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. నిబద్ధతతో పనిచేశారని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.

బదిలీపై వెళ్తున్న డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో పనిచేసినకాలం తన జీవితంలో గొప్ప తీపి గుర్తుగా నిలిచిపోతుందన్నారు. అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది తనకు అందించిన సహాయ సహకారాలతోనే బాపట్లలో సమర్థవంతంగా తొమ్మిది నెలల పాటు విధులు నిర్వహించానన్నారు. అందరి ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్నారు. ఉప తహశీల్దార్‌గా ప్రభుత్వ ఉద్యోగంలోకి చేరిన నాటి నుంచి జవాబుదారీతనం, క్రమశిక్షణతో పనిచేయడం అలవడిందన్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల నిర్వహణ, కృష్ణా నది వరద విపత్తులో సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు కలెక్టర్లు, జేసీలు, ఇతర శాఖల జిల్లా అధికారుల సహకారం ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో వివక్ష.!

(మొదటిపేజీ తరువాయి)

వైసిపిలో కీలకంగా పనిచేసిన ఒకరిద్దరి ఆస్తులను టార్గెట్‌గా చేసినట్లుగా కనిపిస్తోంది. అధికారులు కూడా అధికార పార్టీ ఆదేశాల ప్రకారం ఆక్రమణల తొలగింపు చర్యల్లో నిమగ్నమయ్యారనే ఆరోపణలున్నాయి. మురుగు కాలువలపై ఉన్న ఆక్రమణలు మాత్రమే తొలగిస్తామని నోటీసులో పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపు అందుకు భిన్నంగా జరిగింది. వైసిపి నేతలకు చెందిన రెండు భవనాలను ఆక్రమణల పేరుతో కొంత భాగాన్ని కూల్చివేశారు. ఆక్రమణలోని ఇతరుల భవనాల జోలికి మాత్రం వెళ్లలేదు. మురుగు కాలువలకు లోపల ఉన్న భవనాలను కూల్చడం... ఆ భవనాల కంటే రోడ్డుకు దగ్గరగా ఉన్న భవనాలు కూల్చకుండా వదిలేయడం మార్కాపురంలో చర్చనీయాంశంగా మారింది. కళాశాల రోడ్డులోని లక్ష్మీ షాపింగ్ మాల్ వైసిపిలో కీలక నేత గొలమారి శ్రీనివాసరెడ్డికి చెందింది. ఆ మాల్‌కు ఆక్రమణలకు సంబంధించిన రెడ్ మార్క్‌ను కూడా కాదని భవనం అద్దాలు, మెట్లు ధ్వంసం చేశారు. అదే రహదారిలోని తాడిపత్రి అశోక్‌రెడ్డికి చెందిన భవనం నిర్మాణంలో ఉంది. దాన్ని కూడా ముందు భాగాన్ని కూలగొట్టారు. ఈ రెండింటినీ తప్ప పట్టణంలో మరెక్కడా ఒక్క భవనాన్ని కూడా తాకలేదు. నిజంగా ఆక్రమణలో ఉన్న భవనాలన్నింటినీ కూల్చివేస్తే ఎవరూ విమర్శించే అవకాశం ఉండదు. వివక్ష లేకుండా పూర్తి స్థాయిలో ఆక్రమణలు తొలగిస్తే పట్టణ వాసులంతా హర్షించే వారు కూడా...!

ఆక్రమణల తొలగింపులో గంట, రెండు గంటల సమయం కూడా ఇవ్వకుండా తమను ఆర్థికంగా నష్టపరిచారని కడు పేదలైన కొందరు చిరు వ్యాపారులు, మోటార్ సైకిల్, ఇతర మెకానిక్‌లు వాపోయారు. ఉదయం ఆరు గంటలకు ఏకంగా యంత్రాలతో ఆక్రమణలకు అధికారులు ఉపక్రమించడంతో చాలా మంది నష్టాల్లోకి నెట్టబడ్డారు. షెడ్లలోని సామాన్లు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రేకుల షెడ్లు, బంకులు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. మరో ప్రాంతంలో చిరు వ్యాపారులు, మెకానిక్ వంటి వృత్తి పనులతో జీవనం సాగించేందుకు మరోసారి పెట్టుబడి పెట్టాలంటే రూ.లక్షకు పైగా అవసరం. ప్రస్తుతం తామంతా ఆర్థికంగా దెబ్బతిన్న వారిమేనని పలువురు అధికారుల ఎదుట బోరున విలపించారు.

కూల్చిన లక్ష్మీ షాపింగ్‌మాల్ ముందు భాగం

తాము కొనుగోలు చేసిన ఆస్తుల్లో కట్టడాలు నిర్మిస్తే కూడా ఆక్రమణలంటూ తొలగించడం ఏమిటని గొలమారి క్రిష్టారెడ్డి వాపోయాడు. కాలేజీ రోడ్డులో తాను ఒక్కో గజం స్థలం రూ. లక్ష ఖరీదుతో కొనుగోలు చేశామన్నారు. అన్ని హక్కు పత్రాలు ఉన్నాయన్నారు. అధికారులకు చూపినా పట్టించుకోకుండా కూల్చివేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. కనీసం తన స్థలంలో కట్టడం ఆక్రమణలో లేదన్నారు. మురుగు కాలువకు దూరంలో ఉందన్నారు. ఇంతటి అన్యాయం ఎక్కడా లేదని వాపోయారు.

'లక్ష్మీ' సిబ్బంది ఆందోళన

కాలేజి రోడ్డులోని లక్ష్మీ షాపింగ్ కూల్చివేతకు రంగం సిద్ధం చేయడంతో అందులో పనిచేస్తున్న సిబ్బంది రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. లక్ష్మీ షాపింగ్ మాల్ ఏర్పాటుతో 250 మందికి ఉపాధి లభించిందన్నారు. మార్కింగ్ ఇచ్చిన దాన్ని వరకు కాకుండా లోపలికి కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు.

పోలీసు బందోబస్తు

ఆక్రమణల తొలగింపు నేపథ్యంలో ఎలాంటి ఉద్రిక్తతలకు తావులేకుండా ప్రత్యేక పోలీసు బలగాలను బందోబస్తుగా ఏర్పాటు చేశారు. పట్టణ ఎస్ఐలు ఎం.సైదుబాబు, రాజామోహన్‌రావు, మార్కాపురం రూరల్ ఎస్ఐ అంకమ్మ రావుతో పాటు డివిజన్‌లోని పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. మార్కాపురం సిఐ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఒక ప్రొక్లెయిన్, రెండు జెసిబి యంత్రాల సాయంతో ఆక్రమణల తొలగింపు జరిగింది.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

బైక్ అదుపు తప్పి దంపతులు గాయపడిన ఘటన మార్టూరు పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నాగరాజుపల్లి రోడ్డులోని ఎస్ఆర్ అపార్ట్ మెంట్ సమీపంలో నివాసం ఉంటున్న వంకాయలపాటి బ్రహ్మయ్య, నాగేంద్రం దంపతులు వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్‌పై గన్నవరం రోడ్డులో వెళుతున్నారు. ఎదురుగా మరో బైక్ వీరి వాహనం పైకి అకస్మాత్తుగా రావడంతో బ్రహ్మయ్య నడుపుతున్న బైక్ అదుపుతప్పి దంపతులు ఇద్దరూ కిందపడి పోయారు. అదే సమయంలో వీరి వెనుకగా వేస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా కిందపడిపోయిన బ్రహ్మయ్యకు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్పందించిన స్థానికులు గాయపడిన దంపతులను ముందుగా సమీపంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

మాజీ ఎంపీపీ మృతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

వీరబ్రహ్మయ్య (ఫైల్)

మండలంలోని మక్కెనవారి పాలెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మాజీ ఎంపీపీ కాశిపోగు వీరబ్రహ్మయ్య (70) అనారోగ్యంతో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. 2009 నుంచి 2014 వరకు ఎంపీపీగా కొన సాగారు. కాశిపోగు వీరబ్రహ్మయ్య మృతి పట్ల పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

మాజీ సర్పంచి సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల పరిధిలోని పోతర్లంక ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మద్దూరి సుబ్బారావు అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందారు. గురువారం ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. సుబ్బారావు కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ అన్నారు.

అచ్చమ్మకు నివాళులర్పిస్తున్న మోపిదేవి వెంకట రమణ

ఎంపీపీ తల్లి మృతి పట్ల సంతాపం

ప్రజాశక్తి - నగరం

ఈదుపల్లిలో నగరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య తల్లి చింతల అచ్చమ్మ మృతదేహాన్ని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈయన వెంట గడ్డం రాధాకృష్ణమూర్తి, బండారు రామారావు, ఆకిసెట్టి నాగరాజు, తాడివాక అనిల్ కుమార్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బాపట్ల

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించినట్లు గురువారం కోశాధికారి జోగి సువర్ణ రాజు తెలిపారు. వెంకటరత్నం అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, బండి శ్రీనివాసరావు, యాళం రాజా రమేష్, చెల్లి అశోక్ కుమార్, తతమద్దిబోయిన గోపి, పవన్, విన్నకోట శ్రీనివాసరావు, పవన్, బండ్రెడ్డి అంకమ్మ రావు, శ్రీనివాసరావు, దండమూడి దాసు పాల్గొన్నారు.

పశువుల కొష్టాలుగా అంగన్‌వాడీ భవనాలు

నిధులు మంజూరు కాక నిలిచిన నిర్మాణాలు
అరకొర వసతులతో అద్దె భవనాల్లో కేంద్రాలు
ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, కార్యకర్తలు
పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న అంగన్‌వాడీ భవనాలు పశువుల కొష్టాలుగా మారాయి. ఏల్చూరులో 11 అంగన్‌వాడీ సెంటర్లకు గాను 7 సెంటర్లకు సొంత భవనాలు లేవు. కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. 2014లో అధికారంలో ఉన్న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సొంత బిల్డింగులు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో ఒక్కో బిల్డింగుకు రూ.7 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు పూర్తిగా మంజూరు కాకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ బిల్డింగ్ నిర్మాణాలు స్లాబ్ మట్టంతో పనులు ఆపేశారు. దీంతో బిల్డింగ్‌లను చుట్టుపక్కల వారు తమ పశువులకు కొష్టాలుగా వాడుకుంటున్నారు. అలాగే మక్కెనవారిపాలెం గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న అంగన్వాడి భవనాలు 4, కుందుర్రులో 2, పుట్టావారి పాలెం గ్రామంలో 2 బిల్డింగుల నిర్మాణాలు ఆగిపోయాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వీటి నిర్మాణాలపై శ్రద్ధ చూపలేదు. మండలంలో 70 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. అద్దె బిల్డింగ్‌లలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో పిల్లలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ బిల్డింగులను వెంటనే పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న భవనంలో ఉన్న పశువులు

ఉపాధి హామీతో గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి - కర్లపాలెం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దిగ్విజయంగా అమలు జరిపితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, కర్లపాలెం ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి జాబ్ కార్డుదారుడు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుంటే ప్రజలకు ఉపాధి దొరకటమే కాకుండా తద్వారా గ్రామ అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గ్రామంలో జాబ్ కార్డు లేని వారికి వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్ శివయ్యకు సూచించారు. పంట కాలువలు, పంట బోదెలు తవ్వించుకోటానికి, పశువుల పాకలు నిర్మించుకోవటానికి, వివిధ రకాల పండ్ల తోటలు పెంచుకోవటానికే కాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి.వెంకటేశ్వర రావు, పంచాయతీ వార్డు మెంబర్ శ్రీమతి తాండ్ర పద్మావతి, టెక్నికల్ అసిస్టెంట్ శివయ్య, టిడిపి ఇన్‌ఛార్జి మునిపల్లె చిన్న, తాండ్ర శేషగిరి, డొంకిన రామారావు, బీసబతుని నాగేశ్వర రావు, డొంకిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో రీసర్వే జరిగిన ఆరు గ్రామాల్లోని సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పంగులూరు తహశీల్దార్ సింగారావు సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల గ్రామ సభలు జరిగిన ఆరు గ్రామాల్లో వచ్చిన సమస్యలపై సిబ్బంది దృష్టి పెట్టలన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్టులను తక్షణమే తయారు చేయాలని తహశీల్దార్ ఆదేశించారు. 9వ తేదీన ఎన్నికలకు సంబంధించి పబ్లికేషన్ ప్రచురించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్డు

ఆందోళన చెందుతున్న స్థానికులు
పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు పాత ఎమ్మార్వో కార్యాలయం నుంచి వెల్లటూరు ఛానల్ కాలువ కట్టపై ఉన్న సీసీ రహదారి పూర్తిగా కోతకు గురైంది. ఏ సమయంలోనైనా కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇదే ప్రాంతంలో బాల సౌర్య నగర్ కాలనీవాసులు కూడా ఉండటం, నిరంతరం రైతులు, వ్యవసాయ కూలీలు ఈ రహదారిపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గత మూడేళ్లగా ఈ రహదారికి కోతకు గురై ప్రమాదకరంగా ఉన్నప్పటికీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వేసవికాలంలో దీనికి మరమ్మతులు చేపట్టి కాలువ కోతకు గురికాకుండా సైడ్ గోడ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరుతున్నప్పటికీ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో పశువులు దిగటానికి ర్యాంపు ఉండేదని ఆ ర్యాంపు క్రమక్రమంగా విరిగిపోయి కాలువలోకి పడిపోవడంతో ఇలాంటి పరిస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కాలనీవాసులు నిరంతరం ప్రయాణించే ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి కూలకముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు కింద కోతకు గురైన దృశ్యం

వైద్య పరీక్షలతో కేన్సర్ నివారణ

ప్రజాశక్తి - పంగులూరు

కేన్సర్ వ్యాధి నివారణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా కేన్సర్‌కి దూరంగా ఉండవచ్చుని పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బి.బాల రాజేశ్వరి అన్నారు. జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం పంగులూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాల రాజేశ్వరి మాట్లాడుతూ కేన్సర్ నివారణకు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలన్నారు. పొగాకు ఉత్పత్తులను మానివేయాలని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల కేన్సర్‌ను ధైర్యంగా ఎదుర్కోవచ్చన్నారు. కేన్సర్ ఉన్నవారికి మల, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుందని, చర్మంలో మార్పులు వస్తాయని, పుండ్లు మానకుండా ఉంటాయన్నారు. ఆడవారిలో రొమ్ములో గడ్డలు ఏర్పడతాయని, ఆహారం మింగటంలో ఇబ్బంది ఏర్పడుతుందని, పుట్టుమచ్చల్లో మార్పులు వస్తాయని, నిరంతరం దగ్గు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కృష్ణకుమార్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సిహెచ్‌ఓ భారతి, హెల్త్ ఎడ్యుకేషన్ అనురాధ, సూపర్‌వైజర్ హరిబాబు, స్టాఫ్‌నర్స్ రాఘవమ్మ, ఫార్మసిస్ట్ పద్మావతి, ఏఎన్ఎం జానకి, సిహెచ్‌డబ్ బిందుపావని, ఆరోగ్య కార్యకర్త రాయి సతీష్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరం: మండల కేంద్రంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కళాశాలలో కేన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వి .వెంకటేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.వెంకట నారాయణ, కళాశాల ఐక్యు ఏసి కోఆర్డినేటర్ ప్రసన్న బాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ కేన్సర్ ఒక ప్రమాదకరమైన వ్యాధి అని, ప్రస్తుత జీవన విధానంలో వచ్చిన మార్పులు ఫలితంగా ఈ వ్యాధి ప్రబలుతుందన్నారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పొగాకు వాడకం కేన్సర్‌కి ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.వి.శివయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు: ఇంకొల్లు ప్రాథమిక వైద్యశాల పరిధిలో స్క్రీనింగ్ చేద్దాం క్యాన్సర్ పై విజయం సాధిద్దాం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యులు అంజలీదేవి, భాను ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. మండలంలోని దుద్దుకూరు, ఇడుపులపాడు పీహెచ్‌సీ పరిధిలో కూడా వైద్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వి.కోటేశ్వరరావు, పీహెచ్ఎన్ డి.సహస్ర, ఎంపీహెచ్ఏఎంలు దుర్గారావు, జయరాం రెడ్డి, ఏఎన్ఎం సౌమ్య, ప్రశాంతి, సుభాషిని, నాగరాజు, వైద్యశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నరక ప్రయాణం

అధ్వానంగా భట్టిప్రోలు-పెదపులివర్రు రోడ్డు

రాళ్లు లేచి ప్రమాదకరంగా ఉన్న రహదారి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు నుంచి పెదపులివర్రు, గొరిగపూడి, ఓలేరు వంటి గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బి అధ్వానంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రం భట్టిప్రోలు నుంచి పెద్దపులివర్రు వరకు వెళ్లే రహదారి కొన్నేళ్లుగా పైకి లేచిన రాళ్ల ప్రయాణానికి తీవ్ర ఆటంకంగా మారింది. మండల కేంద్రానికి నిత్యం పెసర్లంక, ఓలేరు, గొరిగపుడి, అక్కివారిపాలెం గ్రామాల నుంచి ప్రజలు వివిధ రకాల పనులపై వస్తుంటారు. అంతేకాక తెనాలి, గుంటూరు, విజయవాడ వంటి ప్రాంతాలకు వెళ్లడానికి రైలు కోసం ఇదే మార్గంలో భట్టిప్రోలు రావలసి ఉంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి పూర్తిగా దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడటమే కాక రాళ్లు లేచిపోయి ఉంది. గత వైసిపి ప్రభుత్వం పాలనలో ఐదేళ్ల పాటు రహదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అప్పటికే దెబ్బతిన్న ఈ రహదారి గడిచిన ఐదేళ్ల కాలంలో మరింత అధ్వానంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

గత రెండేళ్ల క్రితం భట్టిప్రోలు నుంచి మెయిన్ రోడ్డు వరకు సుమారు రూ.20 లక్షలతో గుంటలు పూడ్చి రహదారికి తారును అంటించారు. ఈ అంటించిన తారు వేసిన మూడు నెలలకే కనుమరుగవటం విశేషం. దీనికి సంబంధిత ఆర్‌అండ్‌బి శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆ సమయంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలన జరిపి సంబంధిత శాఖ ఏఈని కూడా సస్పెండ్ చేయడం జరిగింది. అయితే డ్రైన్ నుంచి అక్కివారిపాలెం వరకు ఉన్న రహదారిని కూడా అభివృద్ధి చేయాలనే దృక్పథంతో ఉన్నదాన్ని పెకిలించి వదిలేశారు. దీనివలన ప్రజలకు మరింత అసౌకర్యం కలగటమే కాక వాహనాలు తిరగడానికి కూడా లేనివిధంగా కూడా రహదారి ఛిద్రమైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఈ రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టి ప్రజల అవస్థలను తొలగించాలని కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని సర్వోదయ కాలనీ ఎలిమెంటరీ స్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు అనారోగ్యంతోనే పనులకు వెళ్తున్నారని, పగలు దగ్గరలోని వైద్యశాలకు రావడానికి కూడా తీరిక లేకుండా గడపటం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలోని సాయంత్రం వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో కంటి, కిడ్నీ, లివర్ రక్త పరీక్షలు, ఈసీజీ హెచ్‌ఐవి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయి వైష్ణవి, జాకబ్, జ్యోతిర్మయి వైద్య సేవలు అందించారు.

ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు పొందాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఆధార్ కార్డు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పొందాలని తహశీల్దార్ పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎస్టీలకు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక క్యాంపుల ద్వారా ఎస్టీలకు ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాల అమలులో కనీస ధ్రువీకరణ పత్రాలు కూడా లేక ఇబ్బందులు పడుతూ ఉండడం గుర్తించిన ప్రభుత్వం వీరి కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి ఈవూరి విజయబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఆర్‌కె మూర్తి, దివి రాంబాబు, నాగుల పున్నారావు, వీఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పంగులూరు: పంగులూరు మండలంలోని గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ పి.సింగారావు తెలిపారు. పంగులూరులోని సచివాలయం-2లో ఏర్పాటు చేసిన ఈ ఆధార్ సెంటర్‌ను తహశీల్దార్ గురువారం సందర్శించారు. మండలంలోని గిరిజనులైన ఎరుకల, యానాది కులాలకు ప్రత్యేక ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ఈ ఆధార్ కేంద్రాన్నీ ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. మండలంలోని గిరిజనులు ఈ కేంద్రానికి వచ్చి ఆధార్ కార్డ్ తీసుకోవాలని ఆయన కోరారు. ఇంతకుముందు ఆధార్ కార్డులు తీసుకున్న మండల ప్రజలు ఏమైనా తప్పులు ఉన్నా, సవరణ చేయాల్సి ఉన్నా ఆధార్ కేంద్రానికి వచ్చి సరి చేయించుకోవాలని కోరారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

కషాయాలు తయారుచేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అద్దంకి

ప్రకృతి వ్యవసాయంతోనే మానవాళికి ఆరోగ్యం అని బాపట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణీ శ్రీ అన్నారు. గోవాడలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు వాడకుండా దేశవాళీ వరి రకాలను పండిస్తున్న నరిశెట్టి రమేష్ బాబు పొలాలను మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణతో కలిసి పరిశీలించారు. రత్నచోడి, జమ్ముతావి, ఇన్నపు సాంబ, చంద్రగండు, కాలా బట్టి, కాలా భట్, కొల్లం, మధు మాలతి వంటి పది రకాల పురాతన దేశీ రకాలను రమేష్ బాబు తన పది ఎకరాల భూమిలో పండిస్తూ పలువురు రైతులకు విత్తనాలను సరఫరా చేస్తున్నారు. రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకుండా పలు రకాల కషాయాలు వాడి పంటలు పండిస్తూ పలువురుకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఘన జీవామృతం, వేప కషాయం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి కషాయలు తయారీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ విచ్చలవిడిగా ఎరువులు మరియు పురుగు మందులు వాడకం వలన భూమి ఆరోగ్యంతో పాటు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రతిఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోకిల వనజా రాణి, పద్మలత, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళను అక్షరాశ్యులుగా చేయాలి

ప్రజాశక్తి-మేదరమెట్ల

గురువారం మండల సమాఖ్య, డీఆర్‌డీఏ కార్యాలయంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. అడల్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ తాటికొండ పోతురాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిసిలు వై.సాంబయ్య, ఎస్.కె.మస్తాన్ వలి, ఎం.మేరీ కుమారి, ఎం.ఎస్.ఏ సునీత, వాలంటీర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో సత్తా చాటాలి

ఆర్‌ఐ ఇమామ్‌ను సన్మానించిన ఆర్గనైజేషన్ సభ్యులు

ప్రజాశక్తి-బాపట్ల

పరుగు పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన పురపాలక సంఘం ఆర్‌ఐ ఇమామ్ జాతీయస్థాయి పరుగు పోటీల్లో సత్తా చాటి బాపట్ల ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. పరుగు పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఆర్‌ఐ ఇమామ్‌ను గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆర్గనైజేషన్ సభ్యులు సన్మానించారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ నేషనల్ మీట్‌కు అర్హత సాధించిన ఇమామ్ మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఇమామ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

శిశు మరణాలను నివారించాలి

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

శిశు మరణాలను పూర్తిస్థాయిలో నివారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి విజయమ్మ అన్నారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం లో శిశు మరణాల నివారణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ప్రతి గర్భిణీకి రెండు స్కానింగ్‌లు చేయించాలన్నారు. సూపర్‌వైజర్, మెడికల్ అధికారి రికార్డులు పరిశీలించి శిశు మరణాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్‌ఎస్ శేషు కుమార్, బ్రహ్మం, డీపీవో ప్రేమ పావని పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఒంగోలు పట్టణంలో ఈ నెల 11న జరగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ కోరారు. పర్చూరు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతర పోరాట ఫలితంగా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు సాధించినట్లు తెలిపారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - పర్చూరు

కలుపు మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జాగర్లమూడి గ్రామానికి చెందిన తేళ్ల శ్రీరావమ్మ (41)కు పుట్టుక నుంచి పోలియోతో రెండు కాళ్లకు ఒక చెయ్యికి పోలియో వలన అంగవైకల్యం ఉంది. శ్రీరావమ్మ తన తల్లితో జాగర్లమూడి గ్రామంలోనే నివసిస్తూ టీ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తోంది. తల్లి గత కొంతకాలం నుంచి అనారోగ్యానికి గురవడంతో మంచాన పడింది. దీంతో శ్రీరావమ్మ గత కొంతకాలం నుంచి మానసిక క్షోభకు గురవుతూ తాను ఎవరికీ భారం కాకూడదు అనే ఉద్దేశంతో తన టీ కొట్టు దుకాణంలోనే కలుపు మందు తాగింది. విషయం తెలుసుకొని బంధువులు చీరాల గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. పర్చూరు ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

మూత్ర విసర్జనకు దిగి తిరిగి కారు ఎక్కుతున్న వ్యక్తిని వెనుక నుంచి వస్తున్న ఆటో ఢీకొనటంతో ముగ్గురికి గాయాలైన సంఘటన గురువారం మండలంలోని భగవాన్ రాజుపాలెం ఫ్లైఓవర్ సమీపంలో జరిగింది. అందిన సమాచారం మేరకు.. ఏలూరు జిల్లా నాగుల దేవరపాడు గ్రామానికి చెందిన పల్లి సాంబశివరావు విధి నిర్వహణలో భాగంగా తన కారులో ఒంగోలు వెళుతున్నాడు. మండలంలోని భగవాన్ రాజుపాలెం ఫ్లై ఓవర్ సమీపంలో కారు దిగి రోడ్డు పక్కన మూత్ర విసర్జన చేసి తిరిగి కారు ఎక్కేందుకు వస్తున్న సాంబశివరావును అదే రహదారిలో ఒంగోలు వైపు వెళుతున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాంబశివరావు తలకు బలమైన గాయం కాగా, ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి కూడా గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ సిబ్బంది అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాంబశివరావుకు మెరుగైన వైద్యం అవసరంగా కాగా అతనిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అతని సోదరుడు గణపతి తెలిపారు. ఆటో డ్రైవరును ఒంగోలు తరలించారు. ఆటోను పోలీసులు రేణింగవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

విషజ్వరంతో మహిళ మృతి

ప్రజాశక్తి-ముండ్లమూరు

విషజ్వరంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని పసుపుగల్లులో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. పసుపుగల్లు గ్రామానికి చెందిన షేకు కౌసాబి (48)కి గత నాలుగు రోజుల క్రితం జ్వరం రావడంతో దర్శి, అద్దంకి ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ తగ్గలేదు. బుధవారం ఒంగోలులోనీ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది.

ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-అద్దంకి

గుండ్లకమ్మ నదిలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు యువకుడు గల్లంతైన సంఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పట్నం నుంచి ఊట బావులు సమీపంలో నలుగురు యువకులు గుండ్లకమ్మ నదిలో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ముండ్లమూరు మండలం బట్లపల్లి గ్రామానికి చెందిన టి.నారాయణ నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. సాయంత్రం వరకు నారాయణ ఆచూకీ లభ్యం కాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి వివరాలను సేకరించారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మాజీ ఎంపీపీ మొఖమాటం పార్వతి నాలుగో వర్ధంతి సందర్భంగా వివిధ రంగాలకు చెందిన పలువురు కార్మికులకు నిరుపేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఎంఆర్‌కే మూర్తి, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, దివి శ్రీను, సొంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

14, 17 తేదీల్లో సిపిఎం నగర మహాసభలు

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సిపిఎం ఒంగోలు నగర 13వ మహాసభలు నవంబర్ 14 ,17 తేదీల్లో జరగనున్నట్లు ఆ పార్టీ నగర కార్యదర్శి జి.రమేష్ తెలిపారు. గురువారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి.రమేష్ మాట్లాడుతూ పార్టీ నగర మహాసభ సందర్భంగా ప్రజాపోరు పేరుతో 14వ తేదీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు మున్సిపల్ ఆఫీస్ నుంచి ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు. ప్రదర్శన అనంతరం నాలుగు గంటలకు అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో సభ ఉంటుందని తెలిపారు. సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 17వ తేదీ సుందరయ్య భవన్ లో ప్రతినిధుల సభ జరుగుతుందని వివరించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాసభల్లో ప్రజా సమస్యల మీద చర్చించి, గత మూడు సంవత్సరాల్లో సిపిఎం నిర్వహించిన పోరాటాలు సమీక్షించుకొని భవిష్యత్ కార్యచరణ మీద తీర్మానాలు రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతోందన్నారు. ప్రభుత్వం ప్రజలపై మోపిన రూ. 18 వేల కోట్ల విద్యుత్తు భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మద్యం, బెల్ట్ షాపులు నియంత్రించాలని కోరారు. ఉచిత ఇసుక అందించాలని కోరారు. జమిలి ఎన్నికల నిర్వహిస్తే ఫెడరల్ స్ఫూర్తి, రాష్ట్రాల హక్కులు హరించబడతాయని తెలిపారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా సిపిఎం ప్రచారం చేస్తుందని తెలిపారు. ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని, నగరంలో ప్రధాన సమస్యలైనా పోతురాజు కాలువ ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని, మంచినీటి సమస్య, మురుగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలలో ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. నగర సమగ్రాభివృద్ధిలో భాగంగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.400 కోట్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.500 కోట్ల నిధులు రాబట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి, ప్రజలపై విపరీతమైన భారాలు మోపడం జరిగిందని విమర్శించారు. ప్రజలపై మోపిన భారాలకు వ్యతిరేకంగా ఈనెల నాలుగో తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం నగర మహాసభల సందర్భంగా 14 తేదీన జరిగే బహిరంగ సభను, 17వ తేదీన జరిగే ప్రతినిధుల మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూజిలాండ్ ప్రధానితో టిడిపి ఎమ్మెల్యేలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రావాలని ఆహ్వానం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ భేటీ అయ్యారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి ఆహ్వానం మేరకు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యేలు గురువారం న్యూజిలాండ్ ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధానితో ఎమ్మెల్యేలు ముచ్చటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కీలక అంశాలను ప్రధాన మంత్రికి వివరించారు. దీంతో ఆయన సీఎం చంద్రబాబు తనకు చాలా బాగా తెలుసునని, మంచి విజనరీ లీడర్ అని కితాబిచ్చారు. చంద్రబాబు నేతత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సారథ్యంలో నెలకొల్పిన కియా మోటార్ కార్లు ఆంధ్రప్రదేశ్ నుంచి న్యూజిలాండ్‌కు వస్తున్నాయని ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్రవర్మ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రావాలని ప్రధాన మంత్రిని ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్ర వర్మలు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మార్చిలో అమరావతి పర్యటనకు వస్తానని ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ చెప్పారు. ఎమ్మెల్యేలతో పాటు న్యూజిలాండ్ నేషనల్ పార్టీ ప్రతినిధులు శివ కిలారి, బాల వేణుగోపాల్ వీరం, టిడిపి న్యూజిలాండ్ కోఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ నేతలు మద్దుకూరి దిలీప్, అశోక్, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయండి

కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిరుపేదలైన మహిళల జీవితాలు ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేలా క్షేత్రస్థాయిలో డిఆర్‌డిఏ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డిఆర్‌డిఏలో అమలయ్యే పథకాలపై ఆశాఖ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలను లక్షాధికారులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. డ్వాక్రా సంఘాలలోని మహిళల అభ్యున్నతిపై ప్రభుత్వం దష్టి సారించిందన్నారు. జిల్లాలో 3,40,725 మంది మహిళలు పొదుపు చేసుకుంటూ 33,374 డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. గ్రామ సంఘాలు 1,031 నడుస్తున్నాయన్నారు. పొదుపు మహిళలంతా దాచుకున్న సొమ్ము బ్యాంకులలో రూ.438 కోట్లు ఉన్నాయన్నారు. మహిళలు తమ పొదుపు సొమ్మును వినియోగించుకునేలా 50 శాతం మేరకు నగదును సంఘాలకు విడుదల చేయాలన్నారు. బ్యాంక్ అధికారులు రూ.215 కోట్ల నిధులను మహిళలకు విడుదల చేయాలన్నారు. బ్యాంక్ రుణాలలో నగరం, సంతమాగులూరు, జె పంగులూరు, రేపల్లె మండలాలలో లక్ష్యాలు సాధించకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు బ్యాంకు రుణాలను మంజూరు చేయించాలని ఆయన ఆదేశించారు.

ఉన్నతి పథకాన్ని అధికారులు సమర్థంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. బ్యాంకు రుణాల తిరిగి చెల్లింపులు సక్రమంగా జరగకపోవడంపై ఆరా తీశారు. మొండి బకాయిలు రూ.17.15 కోట్లు నిలిచిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మహిళలను డి ఆర్ డి ఏ అధికారులు చైతన్య పర్చలన్నారు. సమస్యలు ఎదురైతే తక్షణమే జిల్లా అధికారుల దష్టికి తీసుకురావాలని సూచించారు. పీఎంఈజీపి, పీఎంఎఫ్‌ఎంఈ పథకాల ద్వారా మహిళలకు యూనిట్లు మంజూరు చేయాలన్నారు. తద్వారా వ్యాపారవేత్తలను చేయాలని సూచించారు. మహిళలను లక్షాధికారులను చేయడం ఉద్దేశంతో వివిధ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వాటిని సద్వినియోగపరుచుకుని ఆర్థిక అభివృద్ధి వైపు మహిళలు అడుగులు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ఉన్నతి పథకం కింద విడుదలైన నిధులను కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి వారిపై కేసులు పెట్టి, ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలన్నారు. అవసరమైతే ఆర్ ఓ ఆర్ చట్టం కింద నగదు వసూలు చేయాలని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలోని అధికారుల పనితీరు మెరుగుపడాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డి ఆర్ డి ఏ పీడీ పి.పద్మ, ఎల్ డి ఎం శివకష్ణ, పరిశ్రమల శాఖ అధికారులు, డి ఆర్ డి ఏ డిపిఎంలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థుల ఫీజులకు సంబంధించి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. ఒంగోలు ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని చేపట్టే నిరసనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపటం తగదన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ గత వారం రోజుల పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం పెండింగ్ బకాయిలను యాజమాన్యం ఖాతాల్లోకి చెల్లిస్తామని కేబినెట్ ప్రకటించిందన్నారు. ఎప్పుడు జమ చేస్తారనే స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే విద్యార్థులు కళాశాలకు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని విద్యార్థికి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే మరో దఫా ఉద్యమానికి పిలుపునిస్తామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె.విజయ్, ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి జిల్లా ఉపాధ్యక్షులు జి దేవరాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిర్లంచెర్ల

ఆక్రమణలపై మాట మాత్రం చెప్పరా..?

మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు ఏకపక్ష ధోరణిలో ఉన్నారని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ ధ్వజమెత్తారు. ఆక్రమణల తొలగింపు విషయంలో తమకు ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. గురువారం స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిర్లంచెర్ల మాట్లాడారు. ఇక్కడ అధికారులు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడుస్తున్నారన్నారు. కౌన్సిల్ ఒకటి ఉందని గుర్తించడం లేదన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఉన్నది కేవలం టెండర్లు ఆమోదించేందుకు మాత్రమే కాదన్నారు. కనీసం ఆక్రమణల తొలగింపు విషయంలో తమను సంప్రదించకపోవడం సరికాదన్నారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ ముంగమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రాథమిక దశలో గుర్తిస్తే కేన్సర్ నివారణ

అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధిని నివారించవచ్చని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో కేన్సర్‌పై అవగాహన కల్పించి ఎవరూ వ్యాధి బారిన పడకుండా ముందుగా ఇంటి వద్దనే స్క్రీనింగ్ పరీక్షలు జరిపి రక్షణ పొందాలని సూచించారు. నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ ముఖద్వార కేన్సర్ రాకుండా 18 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులు అందరూ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్ మాట్లాడుతూ నోటి కేన్సర్, సాధారణ, బ్రెస్ట్ కేన్సర్ నివారణపై ఈ నెల 14 నుంచి జరిగే ఇంటింటి సర్వేలో 18 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులందరూ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పకుండా చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ జి.భగీరథి ఒంగోలు వైద్య కళాశాల ఎస్‌పిఎం విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.తిరుమలరావు, హెల్త్ టిబి ప్రాజెక్ట్ డైరెక్టర్ బిపి సాగర్, ప్రోగ్రామ్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అనీల్ కుమార్, డెమో ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, సరోజినీ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వేపై

ప్రజలకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ జె వెంకట మురళి

మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల ఆరోగ్యంపై ఈ నెల 14 నుంచి ఇంటింటా సర్వే చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై డివిజన్ మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఎన్‌సిడీసీ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఉపాధి హామీ పనులలో అర్హులైన పేదలందరికీ ఉపాధి చూపాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ అధికారులు విధులలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఉన్నందున ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా ఉంటే సహించేది లేదన్నారు. భూముల రీ సర్వే వేగంగా ప్రారంభించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.